## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:216 | మంగళవారం మార్చి 03, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై డ్రోన్ దాడి..

### చమురు ఉత్పత్తిపై ఎఫెక్ట్

- అరామ్‌కో రిఫైనరీపై దాడి: సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాలలో ఒకటైన 'రాస్ తనురా'లోని అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసింది.
- మంటలు మరియు మూసివేత: ఈ దాడి కారణంగా రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు సమాచారం.
- చమురు ధరల పెరుగుదల: ఇప్పటికే యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర 10 శాతం పెరిగి, బ్యారెల్ 80 డాలర్లకు పైగా చేరుకుంది. తాజా దాడితో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.



## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!




- ఇరాన్ దాడులు: తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ భారీ దాడులకు దిగింది.
- అమెరికా ఎంబసీపై దాడి: కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు సమాచారం. అక్కడ భారీగా పొగలు అలుముకోవడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి.
- పలు నగరాల్లో పేలుళ్లు: దుబాయ్, దోహా, అబుదాబి, మనామా (బహ్రెయిన్) నగరాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.
- సైప్రస్‌లో ఉద్రిక్తత: సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై కూడా డ్రోన్ దాడి జరిగింది, అయితే దీనివల్ల స్వల్ప నష్టమే వాటిల్లిందని అక్కడి ప్రభుత్వం తెలిపింది.
- ఇరాక్ స్పందన: ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలోకి వచ్చిన రెండు డ్రోన్లను ఆ దేశ రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి.

## కళాశాల బస్సును ఢీ కొట్టిన బైక్.. ముగ్గురు యువకుల మృతి




ఏలూరు: ఏలూరులోని డీపాల్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి.. కళాశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో



**అమరావతి, మార్చి 02 (సదా మీకోసం) :** అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, ప్రజల సానుకూల స్పందనపై సోమవారం నిర్వహించిన సమీక్షలో డ్రోన్, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసే మెకానిజం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుళ్లు నివారించేందుకు తమిళనాడులోని శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలని తెలిపారు.

పేజి 2లో ▶

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ఆర్టీజీఎస్, ప్రజల స్పందనపై ముఖ్యమంత్రి సమీక్ష
- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం
- పనితీరు మెరుగుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం
- శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలి
- బస్టేషన్లలో తాగునీటి సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ

పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు ఉండకూడదు
వాట్సప్ మనమిత్ర సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



## మా అబ్బాయి వివాహానికి రండి



హైదరాబాద్‌లో ఈ నెల 5న జరిగే తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ఆహ్వానించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్



అమరావతి: ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

## హైడ్రా పేరిట పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: బండి సంజయ్



కామారెడ్డి: హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ



వికారాబాద్: వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ప్రారంభమైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పేజి 2లో ▶

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు




అమరావతి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2వేలతో మార్చి 25, రూ.4వేలతో మార్చి 30, రూ.10వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. పేజి 2లో ▶

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

- కొత్త బాధ్యతలు: ఫిబ్రవరి 28న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయిన విజయానంద్‌ను, ప్రభుత్వం సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది.
- బాధ్యతల స్వీకరణ: అమరావతి సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన ఈరోజు (మార్చి 2) బాధ్యతలు



## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

రొళ్ల: ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమైన ఘటన శ్రీసత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొళ్ల మండలం హెచ్.టి హళ్లి వద్రహట్టి గ్రామానికి చెందిన వీరేశ్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లి సుబ్బమ్మ, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు రోహిణి, రచనతో కలిసి నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన వీరేశ్.. భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 27న ఇంట్లో మరోసారి గొడవ జరిగింది. పేజి 2లో ▶



## బాలికపై అత్యాచారం.. నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష



రంగారెడ్డి జిల్లా కోర్టులు: ప్రేమ, పెళ్లి పేరుతో మాయ మాటలు చెప్పి బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడి, ఆమెను తల్లిని చేసిన నిందితుడికి న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష, రూ.70 వేల జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. బాలాపూర్ మండలానికి చెందిన షేక్ ముజీద్ ఆటో డ్రైవర్. 2022లో పహాడీషరీఫ్ ఠాణా పరిధిలో నివసించే 16 ఏళ్ల బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.బాలిక గర్భం దాల్చడంతో వివాహం చేసుకోవాలని పట్టుబట్టింది. తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. 2024 ఫిబ్రవరిలో బాలిక మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత కూడా నిందితుడు పెళ్లికి అంగీకరించకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.15 లక్షల పరిహారం మంజూరు చేసింది.

## గజగట్లపల్లి అంగన్వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మార్చి 2,మెదక్ జిల్లా:**



చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఘనంగా జరిగాయి. చిన్నారులకు అన్నప్రసన చేయించారు. సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం

### గ్రామ పరిపాలనలో సమర్థత పెంపే ప్రధాన లక్ష్యం





**చింతపల్లి, మార్చి 02 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 11 గ్రామపంచాయతీలకు చెందిన నూతనంగా ఎన్నికైన గౌరవ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమం 02-03-2026 నుండి 07-03-2026 వరకు నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ, వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు నిధుల వినియోగంపై స్పష్టత కల్పించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో సుజాత, ఎంపీఓ హిందూజా, ట్రైనర్లు ఎస్. మురళీమోహన్, కె. బాలయ్య, సంతోష్, యూసఫ్ పాల్గొని శిక్షణ అందించారు. మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు హాజరై శిక్షణ పొందారు.

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు.
పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సీఎస్‌గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం ఆయన్ను ముఖ్యమంత్రి ఎక్స్అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, తితిదే వేదపండితుల ప్రత్యేక పూజల అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

మొదటి పేజీ తరువాయి

అదేరోజు రాత్రి ఇంటి నుంచి సుబ్బమ్మ, లక్ష్మి, రోహిణి, రచన బయటకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి బంధువులు వెతుకుతున్నా వారి ఆచూకీ లభించలేదు. దీంతో మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గౌతమి తెలిపారు. వీరేశ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

## ఎగువ అహోబిలంలో ఘనంగా రథోత్సవం



ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా జ్వాలా నరసింహస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువు తీర్చారు. అర్చకులు రథం వద్ద సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శుభ ముహూర్తంలో రథాన్ని ముందుకు కదిలించారు. ఆలయ తిరువీధులో స్వామి రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామ స్మరణలతో తిరువీధుల్లో మారుమోగింది. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామి కళింగ నర్తనోత్సవ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామివారిని ప్రత్యేకంగా ఆరాధించారు.

## సౌదీ, బహ్రెయిన్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్

దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ గల్ఫ్ దేశాధినేతలకు ప్రధాని మోదీ



ఫోన్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా మహ్మద్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు దేశాలపై దాడులను ఖండించారు. ఇరు దేశాల్లో భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు.
ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ చీఫ్ ఆయతుల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి.

## అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ

మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. నేడు జరిగే ముగింపు సమావేశంలో రాహుల్ పాల్గొని డీసీసీ అధ్యక్షులు, నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..**

మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

**అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**

ఈసందర్భంగా యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికా (ఖూూా)తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలుపెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై

మొదటి పేజీ తరువాయి

ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.
ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి లో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఈ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. దుబాయ్, దోహా, అబుదాబి, జెరూసలెంలోనూ ఈ ఉదయం పేలుడు శబ్దాలు వినిపించాయి.

## సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో

మొదటి పేజీ తరువాయి

వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు లేకుండా స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదనపు సమాచారం కోసం తప్ప, ఒకే రకమైన వివరాల కోసం ప్రజలను, సిబ్బందిని సర్వేలతో ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను 953కి పెంచినట్లు అధికారులు వివరించగా, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి

ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్‌టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్ఆర్‌టీఎస్ 24/7 హెల్‌లైన్ 0863-2340678, వాట్సాప్ o91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: ష్త్రవశ్రీజూశ్రీఱఅవఝుజూఅతీం.ఎశీఎ ద్వారా సంప్రదించి సహాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## శబరిమల అంశం: అఫిడవిట్ దాఖలు చేయనున్న ట్రావెన్‌కోర్ బోర్డు



కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ గతంలో సుప్రీంకోర్టు(ాబజూతీవఎవ జశీబతీ) తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ తీర్పును తిరిగి సమీక్షించాలని పలు రివ్యూపిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డ్ (టీడీబీ) మాత్రం మొదటి నుంచీ మహిళల ప్రవేశాన్ని (10 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు) వ్యతిరేకిస్తూ వస్తోంది. పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేస్తామని టీడీబీ(ుణదీ) అధ్యక్షుడు కె.జయకుమార్ వెల్లడించారు.దీనిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. "శబరిమల ఆలయ సంప్రదాయాలు, పరిరక్షణ కోసమే ట్రావెన్‌కోర్ బోర్డు ఏర్పాటైంది. మహిళల ప్రవేశం విషయంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగించాలని బోర్డు సమావేశంలో నిర్ణయించాం. ఇందులో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. ఆలయ సంరక్షణే టీడీబీ లక్ష్యం. అందుకే అఫిడవిట్‌ను దాఖలు చేయాలని టీడీబీ నిర్ణయించింది" అని కె.జయకుమార్ తెలిపారు. మార్చి 14లోగా అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. కార్నీ పర్యటన వేళ.. భారత్-కెనడా మధ్య యురేనియం డీల్సుప్రీంకోర్టు 2018లో శబరిమలకు అన్ని వయసుల మహిళల ప్రవేశానికి అనుమతినిచ్చింది. అప్పటి నుంచి ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రస్తుతం ఇవన్నీ సుప్రీం కోర్టు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సహా ఆయా వ్యాజ్యదారులు మార్చి 14లోగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు



పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు క్రింది విధంగా ఉన్నాయి:భద్రాచలానికి చెందిన శేషగిరిరావు తనకు గతంలో 57%గా జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌ను ప్రస్తుతం 2% తగ్గించారని, మళ్లీ 57% ప్రకారంగా సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డీ.ఏ) అధికారులకు ఎండార్స్ చేశారు.అశ్వారావుపేట మండలానికి చెందిన ఊకే అరుణకుమారి తన తల్లి కె. ఆదిలక్ష్మి (లేట్), భర్త నాగేశ్వరరావు (లేట్) వారసురాలిగా 2 కుంటల పోడు వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై తనకు మెమో జారీ అయి రైతుబంధు ప్రయోజనం కూడా లభించిందని, అయితే స్థానిక బ్యాంకు క్రాప్ లోన్ మంజూరుకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం అవసరమని తెలియజేసిందని పేర్కొన్నారు. దీనిపై తగు పరిశీలన చేసి క్రాప్ లోన్ మంజూరు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం హమాలి కాలనీకి చెందిన మూడ్ శ్రీనివాస్ తాను పుట్టుకతోనే 89% అంగవైకల్యంతో బాధపడుతున్నానని, తన భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని, కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారిందని, జీవనోపాధి అవకాశాన్ని కల్పించగలరని కోరారు. దీనిపై తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.చర్ల మండలానికి చెందిన తడికల నాగరాజు తన కుమార్తె వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోగా తిరస్కరించబడిందని, పునఃపరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు.భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పుప్పాల రమేష్ తాను నిరుపేద దివ్యాంగుడినని, ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశానని, స్వయం ఉపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. దీనిపై తగు చర్యల నిమిత్తం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**●హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి.**

**●బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు.**

**●ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.



హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు.ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు,రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.

ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# దగ్గువారిపల్లెలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**●నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేసిన సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు**

**ఎల్కతుర్తి, మార్చి 02 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని దగ్గువారిపల్లెలో నెలలుగా కొనసాగుతున్న నీటి కొరత సమస్యకు గ్రామ నాయకత్వం చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపింది. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేసి నీటి సరఫరాను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు, ఉపసర్పంచ్ చదిరం సుశీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో బోర్ మోటార్





ఏర్పాటుచేసి తక్షణమే నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీరు అందించడం ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మరిన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉపసర్పంచ్ చదిరం సుశీల శ్రీనివాస్ గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కొన్ని సంవత్సరాలుగాగ నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న దగ్గువారిపల్లె ప్రజలు బోర్ మోటార్ల ఏర్పాటుతో ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమవడంతో గ్రామస్తులు గ్రామ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

**2 ఫిబ్రవరి జన సముద్రం, సికింద్రాబాద్ న్యూస్**

ఈనెల 27న భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ ని పురస్కరించుకొని టీ.జీ.ఎస్.ఆర్.టి.సి రాణిగంజ్ డిపో కార్గో లాజిస్టిక్ విభాగంలో భక్తులకు శుభవార్త తెలిపింది అనివార్య కారణాల వలన కళ్యాణానికి స్వయంగా హాజరు కాలేని భక్తుల కోసం స్వామివారి తలంబ్రాలను నేరుగా వారి ఇంటి వద్దకే చేరవేసే బృహత్వర కార్యాన్ని రాణిగంజ్ డిపో లాజిస్టిక్స్ విభాగం ద్వారా చేపట్టింది ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



భక్తులు తమ కోసమే కాకుండా తమ బంధుమిత్రులకు స్నేహితులకు శ్రేయోభిలాషుల కోసం ఈ కళ్యాణ తలంబ్రాలను బుక్ చేసుకునే సదుపాయం కల్పించడం జరిగినది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ సీతారాముల వారి దివ్య ఆశీస్సులను పొందగలరని భక్తులకు సూచించడం జరిగినది తలంబ్రాల బుకింగ్ ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9346581213 సేల్స్ ఎగ్జిక్యూటివ్ సురేష్ గారిని సంప్రదించగలరు

# సర్పంచ్ ఎన్నికల్లో శ్రమించిన వీడియో గ్రాఫర్లకు డబ్బులు చెల్లించాలి

**ఎల్కతుర్తి, మార్చి 02(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వీడియో గ్రాఫర్లుగా పనిచేసిన ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ సిబ్బందికి ఇప్పటివరకు పారితోషికం చెల్లించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ముగిసి మూడు నెలలు గడిచినా, సంబంధిత మండల పరిషత్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని తెలిపారు.ఎన్నికల బడ్జెట్ ఇంకా విడుదల కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ, తమకు రావలసిన చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని వీడియో గ్రాఫర్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు రాతపూర్వక వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను వివరించారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎంపీడీఓలు



సంబంధిత అధికారులంతా స్పందించి వెంటనే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కలెక్టరేట్ ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి, దామెర, ధర్మసాగర్, ఆత్మకూర్, కమలాపూర్, పరకాల, వేలేరు, భీమదేవరపల్లి తదితర మండలాలకు చెందిన వీడియోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దండేపల్లి అంగన్వాడీ 2వ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ

**●గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ అధ్యక్షతన**

**ఎల్కతుర్తి, మార్చి 02(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 2వ అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి దిశగా ఈ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని సర్పంచ్ తెలిపారు. చిన్నారుల విద్యాభ్యాసం, పోషకాహార సదుపాయాల మెరుగుదలకు ఈ కొత్త అంగన్వాడీ భవనం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి



ఏఎంసీ చైర్మన్ సుఖినే సంతాజీ, మండల పార్టీ అధ్యక్షులు అలిగేటి ఇంద్రసేన రెడ్డి, భావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, ఉప సర్పంచ్ శనిగరపు సందీప్, ప్రజా నిర్మాణ శాఖ ఏఈ ఉమామహేశ్వర్, పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి అఖిల హాజరయ్యారు.అదేవిధంగా గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని గ్రామ నాయకులు హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**

మణుగూరు మండలానికి చెందిన 14 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. పేదలకు గృహ వసతి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ పథకం అమలవుతోందని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు లభించడం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు స్థిర నివాసం కలగడంతో పాటు వారి జీవన స్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యం పి ఓ వెంకటేశ్వర్లు , డీ టీ రామారావు , హౌసింగ్ ఏఈ సంతోష్ కుమార్ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , 14 ట్రైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు , కట్టు మల్లారం సర్పంచ్ జగిడి



ప్రసాద్ , విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య , గుట్ట మల్లారం ఉప సర్పంచ్ , సాంబాయిగూడెం సర్పంచ్ ఉషారాణి గారు, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్ , వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు , రామ్ రెడ్డి , గుండగాని నాగేశ్వరావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సహకార విద్యుత్ సరఫరా సంఘం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 2**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గత ఆరు నెలల క్రితం అనుముల మహేందర్ అనే వ్యక్తి పొలంలోని ఓడ్లపై ఉన్న గడ్డిని మిషన్ సహాయంతో కోస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ తీగలను గ్రహించలేదు దీనితో గడ్డి కోసే మిషన్ విద్యుత్ తీగలకు తగలడంతో అనుముల మహేందర్ అనే వ్యక్తి అక్కడికక్కడే విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా సెస్ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మృతుని భార్య మమతకు అందించారు అనుకోని కారణాలతో విద్యుత్ ఘాతానికి గురైన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటామని



ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి స్వప్న ఉపసర్పంచ్ మానుక సత్యం నాయకులు తిరుపతి మానుక రాజు భాస్కర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి మల్యాల మనోజ్ కుమార్ వాళ్యా నాయక్ పారేళ్ల రాజు దప్పుల శ్రీకాంత్ కడారి శ్రీనివాస్ సెస్ ఏ.ఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లైన్ మెన రాములు చందు తదితరులు పాల్గొన్నా.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 2, 2026:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్, దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 2, 2026:



మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని, ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాలో 14 సంవత్సరములు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము 3 నెలల పాటు కొనసాగుతుందని, తర్వాత ఈ కార్యక్రమమును జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి, ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరములు తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్ / భోజనం చేసి రావాలని తెలిపారు. టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని, అనారోగ్యంతో ఉన్నా, అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఏ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ, డి పి హెచ్ ఎన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరం,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 2, 2026:



పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8 ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ :

**●గ్రామ పంచాయతీ కార్యదర్శి కి సర్పంచ్ చక్కటి రాజ సులోచన కు అందించిన వినతి పత్రం.**

**●గ్రామ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన**







పెద్దవీడు జనసముద్రం న్యూస్ మార్చ్ 02 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ

గ్రామంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మహిళా సంఘ భవన నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అడ్డుకుంటున్నారని మహిళా సంఘాల సభ్యులు మరియు ప్రస్తుత గ్రామ ప్రతినిధులు ఆరోపించారు. గ్రామంలో అభివృధి పనులు చేయకుండా ఆటంకం కలిగిస్తున్నారు ఇళ్ల చేయడం సరి కాదుఅంటూనా మహిళా సంఘాలు. శ్రీనివాస్ గౌడ్ పైన చర్యలు తీసుకోవలీ అని ఈ మేరకు రాత పూర్వకంగా సర్పంచ్ చక్కటి రాజ సులోచన కు డిప్యూటీ సర్పంచ్ రవీందర్ నాయక్ కు గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇంతటితో ఆపాక పోతే ఏం పి డి ఓ కీ కూడా వినతి పత్రం అందజేస్తాం అంటూనా మహిళా సంఘాలు.

## పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 3



కూకట్పల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణరావు , మరియు అల్లాపూర్ మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మెద్ గౌసుద్దీన్ , అల్లాపూర్ డివిజన్ లోని పలు బస్తిలు, స్పర్ధర్ నగర్ రాజీవ్ గాంధీ నగర్ , అల్లాపూర్, శివాజీ నగర్, రామారావు నగర్ లో సోమవారం నాడు పర్యటన చేసారు .సబ్దర్ నగర్ వాసవి దగ్గర కల్వర్ట్ పనులు నిర్మాణం కొరకు, మరియు రాజీవ్ గాంధీ నగర్ సి బ్లాక్ నుండి-ూా బ్లాక్ బండ పక్క నుండి రోడ్ వేయాలని స్థానిక ప్రజలు కోరడం తో ఎమ్మెల్యే వెళ్లి తప్పకుండ ఆయా విభాగ అధికారులతో మాట్లాడి త్వరలో రోడ్ పనులను పారంబిస్తామని హామీ ఇచ్చారు, అలాగే సర్వే నెంబర్ 18, నుండి క్యూబా మస్జీద్ వరకు స్టామ్ వాటర్ డ్రెన్ పనులను పరిశీలించారు,అదేవిదంగా శివాజీ నగర్ లో గత కొన్ని ఏళ్లుగా బస్తి వాసులు తమకంటూ ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరడం తో స్థలం పరిశీలిన చేశారు, రామారావు నగర్ లో నాలా పనులు పూర్తి అయినప్పటికీ 100 మీటర్లు నాలా పనులు పెండింగ్ ఉండటం తో ఇంజనీరింగ్ సెక్షన్ ఈ ఈ ని ఎస్టిమేట్ వేసి తన దృష్టికి తీసుకురావాలని తదుపరి శాంక్షన్ చేపించి పనులను ప్రారంబించాలని అధికారులను తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ వచ్చిందంటే ఏదో ఒక రూపాన వారికి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా రంజాన్ తోఫా ఇచ్చేవారమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి ఆమడ దూరాన్ని నిలిపి పెండింగ్ పనులు కూడా పూర్తి చేయడం లేదని శానిటేషన్ విషయంలో అశ్రద్ధ వహించడం వల్ల దోమల విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని శానిటేషన్ డ్రైనేజ్, పెండింగ్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమం లో ఈ ఈ రాజేశ్వరి ,డి ఈ రమేష్, ఏ ఈ రంజిత్ ,వర్క్ ఇన్స్పెక్టర్ వినాయక్ రావు వాటర్ వర్క్స్ మేనేజర్ విలియమ్స్, ఎంటమాలజీ డిపార్ట్మెంట్ , మరియు అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ లింగాల ఐలయ్య , నాగుల సత్యం హమీద్, రియాజ్, యోగిరాజు, విజయ గౌడ్ బాలయ్య మోహన్ , నసీర్ ,జిలాని ,రమేష్ , గ్యానేశ్వర్ రఫీక్, సలీం, నూర్ ఖాన్, మొయిజ్, రాంబాబు, దుర్గా, జిబెర్, రాజు అస్లాం రవీంద్ర రెడ్డి రామ్ రెడ్డి సంజీవ్ రెడ్డి సీనియర్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు..

## ఎయిర్ టేక్ యంత్రంతో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లీన్ చేయించిన యువనేత

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 3



కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ ఫేస్ 2 కాలనీలో డ్రైనేజీ పొంగి సమస్యగా ఉందని కాలనీ ప్రజలు శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి సమస్యను వివరించడం జరిగింది. ఎమ్మెల్యే మరియు మాజీ కార్పొరేటర్ ఆదేశాల మేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా కాలనీ లో ఉన్న చిన్న డ్రైనేజీ లైన్ తో సమస్య ఏర్పడుతుందని, నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మరియు మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజీ లైన్ మంజూరు చేయిస్తామని యువనేత కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పిల్లల మేధస్సుకు పదును పెట్టిన బిజీ బ్రేన్ స్కూల్





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 2

కూకట్పల్లి ఆల్విన్ కాలనీలో ద బెస్ట్ స్కూల్ అంటే బిజీ బ్రేన్స్ స్కూల్లో అభ్యాసకుల కన్వాస్ అనే కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారి పిల్లల ప్రతిభాపాటవాలను గుర్తించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ బిజీ బ్రేన్ స్కూల్ అన్నిటి కంటే భిన్నమైన స్కూల్ అని, వారు పిల్లలకు నేర్పించే పద్ధతులు చాలా సృజనాత్మకంగా ఉన్నాయని, వారి పిల్లలు అన్ని ఆక్టివిటీస్ చేసి చూపిస్తూ ఉంటే ఆశ్చర్య చకితులము అయ్యాము అని వివరించారు.

మా పిల్లలకు ఉపాధ్యాయులు నేర్పించే విధానం తమకు బాగా నచ్చిందని , ఇలా నేర్పిస్తేనే పిల్లల్లో సృజనాత్మకత పెరిగి చదువు మీద శ్రద్ధ పెరుగుతుందని చెప్తూ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు మనం చెప్పే లెవల్ అర్థం కానప్పుడు వాళ్ళ లెవెల్ కి వెళ్లి మనం బోధించాలి . అప్పుడే వాళ్లలోని చురుకుతనం, తెలివితేటలు బయటపడతాయి. మేము పిల్లలకు ఏ విధంగా అర్థమయ్యే రీతిలో యాక్టివిటీ బేస్ లో నేర్పిస్తాము అనేది తల్లిదండ్రులకు తెలియజేయాలనే ఉద్దేశంతో అభ్యాసకుల కన్వాస్ నిర్వహించామని తెలిపారు.

## ఆర్టీసీ కంటోన్మెంట్ డిపో సంబంధించిన సమస్యలకు నేడే డయల్ యువర్ డిఎం కు ఫిర్యాదు చెయ్యండి

2 ఫిబ్రవరి జన సముద్రం సికింద్రాబాద్ న్యూస్



సికింద్రాబాద్ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఈ రోజున మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00గంటల వరకు వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు సూచనలు మరియు ఫిర్యాదులను మా దృష్టికి తీసుకురావాలనీ, అలాగే మా సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబరు 9959226143 చేయగలరని కోరారు

# నాగిరెడ్డిపల్లి లో బిఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి మహా ధర్నా....







- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం..**
- **రైతుల కోసం యాసంగి పంటకు సకాలంలోయూరియా అందక**
- **యాప్ ద్వారా రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకులు...**
- **బిబిసర్పంచపోరం అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి**

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి మండలం లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చౌరస్తా వద్ద రైతు మహా ధర్నా రాస్తా రోకో కార్యక్రమం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు జక్క రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయిందని, యాసంగి పంటకు సకాలంలో యూరియా సరఫరా చేయకుండా యాప్ ద్వారా రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల ద్రోహి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి, చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, సర్పంచులు. ర్యాకల సంతోషి శ్రీనివాస్, పడాల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, కంకల లలిత కిష్టయ్య, నాగెల్లి గిరిజ రమేష్ గౌడ్, కొండూరి దానమ్మ, సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు...అబ్బగాని వెంకట్ గౌడ్, మద్ది బుచ్చి రెడ్డి, చిందం మల్లికార్జున్, సుబ్బూరు రమేష్, రాసాల మల్లేశం, నోముల మహేందర్ రెడ్డి, అంకర్ల మురళి, చిన్నం పాండు కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ్య, చింతల శంకర్ గౌడ్, సుధాకర్ నాయక్, సాబాన్కార్ వెంకటేష్, కునుసోత్ రెడ్డి నాయక్, కూనూరు ఆంజనేయులు, పడమటి జైపాల్ రెడ్డి, జిట్టా లక్ష్మా రెడ్డి, చింతల వెంకట్ రెడ్డి, ఎలిమినేటి విఠల్ రెడ్డి, షేర్ ఖాన్, పోల ప్రవీణ్, పిన్నింటి మధు రెడ్డి, చింతల దేవేందర్, నల్లమాస రాజు, జనగాం మహేష్, రాసాల లింగ స్వామి, సిల్వేరు మదు, చుక్క పద్మయ్య, రేపాక యాదగిరి, మొలుగు నాగరాజు, పాశం మహేష్, నరేష్ నాయక్, మట్ట బాలకృష్ణ, నీల భరత్, సుర్వి సంపత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణం కేటాయించాలి : మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ.

మణుగూరు, జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 2.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ కి మాజీ జెడ్పిటిసి పాల్వంచదుర్గ నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అనేక ఇళ్లు మంజూరై పూర్తి అయినప్పటికీ, చాలా ఇళ్లు ఇంకా పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మండలాల వారీగా

బూర్గంపాడు మండలం: 206 ఇళ్లు మంజూరు కాగా, 147 పంపిణీ చేశారు. 59 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

అశ్వాపురం మండలం: 330 ఇళ్లు మంజూరు కాగా, 88 మాత్రమే పంపిణీ చేశారు. 242 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. మణుగూరు మండలం: 300 ఇళ్లు మంజూరు కాగా, 200 పంపిణీ చేశారు. 100 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. పినపాక మండలం: 173 ఇళ్లు మంజూరు కాగా, 120 పంపిణీ చేశారు. 53 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

గుండాల మండలం: 320 ఇళ్లు మంజూరు కాగా, కేవలం 42 ఇళ్లు మాత్రమే పంపిణీ చేశారు. మిగిలినవి ఇంకా ఇవ్వలేదు. పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడం వల్ల అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే గతంలో పినపాక నియోజకవర్గంలో గోదావరి వరదల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే పూర్తి అయిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆమె జిల్లా అధికారులను కోరారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సామాజిక ఉద్యమ నమస్కారాలు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 2




తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు మాదిగలకు అవకాశం కల్పించాలి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ యె లగందుల బిక్షపతి మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు మూడు పార్లమెంటు సీట్లు ఉంటే ఒక్క మాదిగ వ్యక్తికి కూడా ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను మోసం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకున్న మాదిగలకు పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతినిత్యం లేకపోవడం అంటే కాంగ్రెస్ పార్టీ మాదిగల గొంతు కోసినట్టే గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు మాదిగలకు కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో గౌరవ మందకృష్ణ మాదిగ గారు ఏ పిలిపించిన ఉద్యమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉద్ధృతం చేస్తాం అని తెలియజేస్తున్నాం ఈ యొక్క ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ ఎంఎస్పి సీనియర్ గుండ్రెడ్డి రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ కోనరావుపేట మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర మాదిగ ఎమ్మార్పీ జిల్లా నాయకులు సామల ప్రతాప్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు

# సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోళీ వేడుకలు జరుపుకోండి

- **జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 2



మహబూబాబాద్ జిల్లాలో హోళీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు. హోళీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలుపండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలుఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

# కట్టమైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్
కుత్బుల్లాపూర్ ప్రతినిధి 3



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ కట్ట మైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా అవసరాలకు అనుగుణంగా కాలనీ అభివృద్ధి, సంక్షేమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ సంక్షేమ సంఘ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని, బస్తీ వాసులంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే కాలనీ అభివృద్ధి సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ పీట్ల మధు, అధ్యక్షులు అంబదాసు, ఉపాధ్యక్షులు కాజా, తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి, సంయుక్త కార్యదర్శి ఎండి. కలాం, కోశాధికారి మల్లారెడ్డి కార్యదర్శి వి. శ్రీను, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, బోయిని మహేష్, తారా సింగ్, దూలప్ప, చెట్ల వెంకటేష్, నవీన్, ప్రసాద్, శివా నాయక్, శ్రావణ్, హుస్సేన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల సమస్యలకు చెక్... మీర్జాలగూడలో భారీ డ్రైనేజీ ప్రాజెక్ట్ ప్రారంభం

మల్కాజ్‌గిరిమార్చ్ 02, జనసముద్రం న్యూస్:



మీర్జాలగూడ డివిజన్ పరిధిలోని రాజశ్రీనివాస్ నగర్, రాజా నగర్, వెంకటాద్రి నగర్ కాలనీలలో ఎన్నో సంవత్సరాలుగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు దెబ్బతినడం, ఇళ్లలోకి నీరు చేరడం వంటి సమస్యలతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ. 1 కోటి నిధులతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు మంజూరు చేయబడినట్లు కాంగ్రెస్డ్ నాయకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకుడు పి.వి. సత్యనారాయణ, సిరిగిరి రాజు, శ్రీకాంత్ యాదవ్, రాజు, వినయ్ తదితరులతో పాటు కాలనీవాసులు వెంకటేశ్వరరావు, రాకేష్, లక్ష్మణరావు, పాపిరెడ్డి, లవ్ కుమార్, సింగర్ క్లైమేట్ పాపయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించిన మైనంపల్లి హనుమంత రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కోరారు.

# అడవికి నిప్పు, మంటలను అదుపు చేసి, అడవిని రక్షించిన అటవీశాఖ అధికారులు.





**ఫారెస్ట్ అధికారులను అభినందించిన పలువురు..**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:
అశ్వాపురం మండలం పరిధిలోని తుమ్మలచెరువు అటవీ ప్రాంతంలో ఊహించని విధంగా మంటలు చెలరేగి అడవి మొత్తం వ్యాపించి, అటవీ ప్రాంతం మంటల్లో కాలి బూడిదవుతుందని , సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉపేందర్ ఆదేశాల మేరకు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి కిరణ్ ఫారెస్ట్ సిబ్బంది కలిసి అడవికి నిప్ప అంటుకున్న ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపు చేసే ఫైర్ బ్లోయర్ సహాయం తో మంటలను పూర్తిగా ఆర్పి వేయడం జరిగిందని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్ ఇరవెండి సెక్షన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ఆఫీసర్ కిరణ్ మాట్లాడుతూ, వేసవికాలంలో అడవి ఆకులు రాలి ఉండడంతో అడవిలో ఎవరైనా మంటలు జలరేగేవిధంగా అడవికి నిప్పు పెట్టినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవిలో ఉన్న వన్యప్రాణులకు అడవిలో ఉన్న సహజ సంపదకు ఎటువంటి హాని తలపెట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుమ్మలచెరువు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె రమేష్, ప్లాంటేషన్ వాచర్స్, బొడ్డు శ్రీను, పొట్ట సత్యం ఉన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 2:



భీమారం గ్రామపంచాయతీని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచడమే తమ లక్షమని భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మిబి పున్నం చందు, అన్నారు, సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం నుండి, నూతనంగా భీమారం మండల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు 12.50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీరాజ్ ఏఈ రాజకుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి, గుండు తిరుపతి, జరుపుల రాజ్ కుమార్ నాయక్, కొక్కుల నరేష్, దాసరి ప్రకాష్, భూక్యా రాజ్ కుమార్, పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలి

**●తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**

**చింతపల్లి మార్చి 2 : జనసముద్రంన్యూస్ ప్రతినిధి.**





చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో అంగరంగ వైభవంగా తీదేడు శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం ఈ సందర్భంగా తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరూ శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని అన్నారు. తీదేడు గ్రామంలో ఉన్న శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆధ్యాత్మిక చరిత్రకు ప్రతీకగా నిలిచిన శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈ సంవత్సరం కూడా ఘనంగా బ్రహ్మోత్సవాలకు ముస్తాబైందన్నారు. దేవస్థానం పరిసరాలు విద్యుత్ దీపాలు, పుష్పాలతో అందంగా అలంకరించబడగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని విశ్వకర్మ భజన బృందం, డప్పు చప్పులతో ఊరేగింపుగా గుట్ట ఎక్కించడంతో పాటు కామదహనం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, నిత్య అన్నదానం, రథోత్సవ మహోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, ఉచిత అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణ శర్మ సోదరులు, సురభి ప్రభాకర్ శర్మ, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, గ్రామ పాలకవర్గం వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు, గ్రామ పెద్దలు మర్రు రామారావు, మోర కిరణ్, జూలురి శ్రీధర్, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యాసంస్థలు

**●సైకాలజిస్ట్ పేరేటింగ్ మెంటర్ సుధీర్ సంద్ర**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 2**







మహబూబాబాద్ పట్టణ పరిధిలో గీతాంజలి విద్యాసంస్థలు మహబూబాబాద్ లో ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు, సైకాలజిస్ట్ పేరేటింగ్ మెంటర్ సుధీర్ సంద్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు విద్య విలువలు గురించి మరియు స్టడీ స్కిల్స్ గురించి అంతే కాకుండా వాల్యూతో జీవించడం ఎలా అనే విషయాల పైన పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత సెషన్ లో పేరెంట్స్ అందర్నీ ఉద్దేశించి పిల్లలు సెల్ఫోన్కు ఎలా అడాక్ట్ అవుతారు ఎందుకు అవుతారు దాంతో జరిగే నష్టాలు ఏంటి అని తెలియజేస్తూ పిల్లల్ని ఇంటి దగ్గర ఎలా గైడ్ చేయాలో సుమారుగా 900 మంది తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ రామకృష్ణ సార్ మరియు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు డైరెక్టర్స్ కిరణ్, దేవేందర్ రాహుల్ వర్మ, ప్రిన్సిపల్స్ ప్రవీణ్, రాజేష్ , ప్రియాంక సర్కార్, మాయ యోగాచార్యులు సదానంద బాపూజీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంత మంచి ప్రోగ్రామ్ కి పిలవగానే వచ్చేసినటువంటి తల్లితండ్రులందరికీ పాఠశాల యజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతూ పిల్లలను అద్భుతమైన పౌరులుగా తయారు చేయడమే మా లక్ష్యం అని పేరెంట్స్ కు తెలియడం జరిగింది. ఇంత మంచి ప్రోగ్రాం కండక్ట్ చేసినందుకు యజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మూడవ ప్రపంచ యుద్ధానికి అవకాశాలు ఉన్నాయి: శీతల రోషపతి

**జనసముద్రం న్యూస్ మార్చి 3 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**



ప్రపంచ మానవాళి మనుగడకే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అమెరికా--ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు మరణించడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులు ప్రారంభిస్తే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం ఉన్న భారతీయులను తక్షణమే సురక్షితంగా భారతదేశానికి తీసుకురావాలని, వారి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆయన డిమాండ్ చేశారు.

హుజూర్ నగర్లో జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ, ఇరాన్ పాలకుల మత అసహనం దేశాన్ని సంక్షోభ దిశగా నడిపిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య విధానాలను పాటిస్తూ ప్రజలను గౌరవించి ఉంటే ఇలాంటి పరిస్థితులు రావని వ్యాఖ్యానించారు.

ప్రజా సమస్యలపై నిరసన తెలిపిన ప్రతిపక్ష నాయకులు, ప్రజలపై తీవ్ర చర్యలు తీసుకున్నారని, వేలాది మందిని హతమార్చిన ఘటనలపై ప్రపంచ దేశాలు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చైనా, రష్యా మరియు ఐక్యరాజ్యసమితి పరిస్థితిని నియంత్రించేందుకు ముందుకు రావాలని, ఇందులో భారతదేశం కూడా కీలక పాత్ర పోషించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వెంకన్న, పద్మ, శారద, మణి, రజిత, జానకి, తిరుపతమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం చొరవతో దశాబ్దాల నీటి కొరతకు పరిష్కారం.



**- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం.**

**- 65 లక్షలతో ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన.**

**- వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన సన్మానం.**



**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 2.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో దశబ్దాల మంచి నీటి సమస్య కు ఎమ్మెల్యే పాయం కృషి తో శాశ్వత పరిష్కారం లభించింది. తాగునీటి సమస్య ను పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వర్తక సంఘం సభ్యులు కలిసి కోరారు. సమస్య ను విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులతో మాట్లాడి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. డి ఎం ఎఫ్ టీ నిధులతో రూ 65 లక్షల అంచనా వ్యయంతో 93 వేలు లీటర్ల నిల్వ సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా భూమిపూజ తో శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారించినందుకు క్రాస్ రోడ్ వర్తక సంఘం, ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ కే వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యూ. ఎస్ డి ఈ బ్రహ్మ దేవ్,మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జి రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, జి శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, పోలిశెట్టి హరీష్, వి లక్ష్మిరెడ్డి, అచ్చా నవీన్, నిట్ట వెంకటేశ్వర్లు, సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# భీమారం ఊర చెరువును అభివృద్ధి చేయండి,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 2:**

భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల ఊర చెరువును మినీ ట్యాంక్ బంద్ గా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉష్క మల్ల పున్నం చంద్, ఆవుల సురేష్, ఉష్క మల్ల శ్రీనివాస్, సోమవారం రోజున ఇరిగేషన్ డి ఈ సునీతకు వినతి పత్రం అందజేశారు

# మణుగూరు - బయ్యారం రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభం.

**మణుగూరు, జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 2.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు మండలం, రామానుజవరం గ్రామ సమీపంలో, మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పరిశీలించారు. గత కొద్ది నెలలుగా ఈ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, స్కూల్ బస్సులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్, తమ్మిశెట్టి సాంబ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రహదారి మరమ్మతు పూర్తయితే మణుగూరు ప్రాంత ప్రజలకు, బీటీపీఎస్ ఉద్యోగులకు, విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలగనుంది.

# పరీక్షల ఒత్తిడిని జయించి.. లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చ్ 2**



మహబూబాబాద్ జిల్లా లో రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, ఒక ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజు కృష్ణ అన్నారు. సోమవారం కురవి మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు బాలల హక్కులు,?పోక్సో చట్టం, బాల్య వివాహల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. న్యాయ పరమైన సలహాలు, సూచనల కొరకు నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100, బాల్య వివాహల నివారణ, బాల కార్మిక నిర్మూలన కొరకై ఫిర్యాదులు లేదా సహాయం కోరకు 1098 నెంబర్ ను సంప్రదించవలెనన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ వారు రూపోందించినటువంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి బాలాజీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నాయకత్వ వికాసం కోసం స్వపరిపాలన దినోత్సవం నిర్వహణ

**చింతపల్లి మార్చి 02: జన సముద్రం న్యూస్ ప్రతినిధి**




చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులచే స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి పాఠాలు బోధించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావుకు గజమాలతో ఘన సత్కారం!





హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ తన్నీరు మల్లికార్జున్ రావు గారిని ఘనంగా గజమాలతో సత్కరించిన హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు గారు మఠంపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్ గారు యాతవాకిళ్ళ మాజీ సర్పంచ్ బుడిగ కాశయ్య గారు యాతవాకిళ్ళ గ్రామ ఉప సర్పంచ్ బొమ్మకంటి బాల నాగయ్య గారు వార్డు మెంబర్స్ కుక్కల పెద్ద సైదులు గారు మాలోతు బాలు నాయక్ గారు మాలోత్ వినోద్ నాయక్ గారు యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కుల గురువయ్య యాదవ్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు చిన్న సముద్రం న్యూస్ మార్చి 3 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి

# 9వ వార్డు లోని నూతన సీసీ రోడ్ల నాణ్యతా ప్రమాణాల పై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 2 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 9వ వార్డు నందు నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను పరిశీలించి, వాటి నాణ్యత ప్రమాణాలపై మున్సిపల్ అధికారులతో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్షించడం జరిగినది.
ఈ సమీక్ష కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు, డిఇ రాఘవ, వజ్రం నాయక్, షేక్ జానీ భాష, బండ్ల శ్రీనివాసరావు, ఆంజినేయులు, రామాటాకీస్ జానీ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నెరవేగాల పట్ల అప్రమత్తంగా ఉండండి. -అవగాహన కార్యక్రమంలో ఎస్సై మహేష్.



**కుందుర్పి మర్చి, 2,జనసముద్రం న్యూస్:**
ప్రజలందరూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుందుర్పిఎస్ఐ మహేష్ పేర్కొన్నారు మండల కేంద్రమైన కుందుర్తిలో శ్రీ రాధాస్వామి విద్యాలయంలో ఆన్లైన్ గేములు,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు మహేష్ మాట్లాడితూ పిల్లలు తమ తల్లిదండ్రుల సెల్ఫోన్లను తీసుకుని గేమ్ ఆడుతున్న సమయంలో వచ్చే ప్రకటనలు నొక్కడం వల్ల అందులో ఉన్న సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరడంతో పాటు తల్లిదండ్రులు దాచుకున్న నగదు కూడా మాయం అవుతుందని కావున ఆన్లైన్ గేములు ఆడొద్దు అన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజు ప్రధానోపాధ్యాయురాలు సుశీల రాజు ఉపాధ్యాయులు దిలీప్ కుమార్ రంగనాయకులు హనుమంతరాయుడు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సుందరీకరణకు సహకరించండి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 02.**
మున్సిపాలిటీసుందరీకరణకుప్రతిఒక్కరూసహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. పట్టణంలో నూతనంగా వేస్తున్న ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులను ఆయన సోమవారం స్వయంగా పరిశీలించారు.
స్థానిక రింగ్ రోడ్డు వద్ద నుంచి మార్కెట్ యార్డ్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను, డ్రైనేజీ నిర్మాణాలను అధికారులతో సమీక్షించారు.
నాణ్యతప్రమాణాలనుపరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీ అక్రమణలను గుర్తించి, అక్రమణలను తొలిగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చిన్నారికి 1,69,000 ఆర్థిక సహాయం

## కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలో చిన్నారి చికిత్స నిమిత్తం విరాళం అందజేస్తున్న దృశ్యం.



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 02,**
ఏలూరుజిల్లా,కొయ్యలగూడెంమండలంలో తీవ్ర అనారోగ్యంతో ఉన్న చిన్నారికి దాతలు స్పందించి భారీ విరాళాన్ని సోమవారం చిన్నారి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. బయ్యనగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వీర శివ, శిరీషలకు వారం రోజుల క్రితం పాప జన్మించింది. అయితే పాపకు ఊపిరితిత్తుల సమస్య ఉండడంతో ఖరీదైన వైద్యం చేయాల్సి ఉందని లేదంటే పాప ప్రాణానికి అపాయమనీ రాజమండ్రి కి చెందిన వైద్యులు నిర్ధారించారు. దీంతో విషయాన్ని బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన మద్దు తేజ విశ్వనాథ్ మరికొంతమంది యువకులు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు.విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం ఐఎస్టిఎస్ కళాశాల డీన్ రియాజ్ ఖాన్ తమ విద్యార్థులతో కలసి 21వేల ఐదు వందల రూపాయలు సేకరించారు. అదేవిధంగా బయ్యనగూడెం యువకులు 50వేలు సేకరించి పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ ముద్దు బాల నాగేశ్వరరావు చేతుల మీదుగా మొత్తం విరాళాన్ని పాప కుటుంబీకులకు అందించారు. అదేవిధంగా కన్నాపురం యువకులు 75 వేల రూపాయలు మార్చి 1వ తేదీ అందజేసినట్లు తెలిపారు.

# అంగన్వాడీలను అన్నీవిధాలుగా ఆదుకుంటాం..! -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 02**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలను కూటమి ప్రభుత్వం అన్నీవిధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంగన్వాడీలకు జీతాలు పెంచి, ఆర్థిక భరోసా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో 56 వేల మొబైల్ ఫోన్ల పంపిణీ చేసి, పని భారాన్ని తగ్గించమన్నారు. అంగన్వాడీ సిబ్బంది డిమాండ్ చేస్తున్న 10 డిమాండ్లలో ఇప్పటికే తొమ్మిది కోర్కెలను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలిపారు. గతంలో 40 రోజులు ధర్నా చేసినా.., జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని, చంద్రబాబు నాయకత్వంలో అంగన్వాడీల సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. అంతేకాక అంగన్వాడీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి, త్వరలో సరైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన.

- కరువుధ ప్రాంతంలో వైద్య, విద్య సేవలను చేరవేస్తాం.
- వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.
- ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల చాలా గర్వంగా ఉందని జనులు.
- ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు నిర్వాహకులు బికె శాంతి కుమారి మల్లారెడ్డి లు ధన్యవాదాలు.
- ఈనెల 29న కంబదూరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ.




**కుందుర్పి, మార్చి ,2, జనసముద్రం న్యూస్ :.**
ఉచిత వైద్య శిబిరంకు ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది.జిల్లాలోనే కళ్యాణదుర్గం కరువు ప్రాంతం ఖిల్లాగా నెలకొందని, ఈ నియోజకవర్గం లోని ఐదు మండలాలలో వైద్య ,విద్య సేవలను ప్రజలకు చేరవేస్తామని, బసాపురం వాసులు, హైకోర్టు అడ్వకేట్, బి.కె ,మల్లారెడ్డి, వివేకానంద ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి,కె,శాంతి కుమారిలు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో వివేకానంద మిషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరమును చేపట్టారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి సహస్ర ఆసుపత్రి ఆర్థో వైద్యాధికారి ,జి ,రామ్ రెడ్డి, అనంతపురం శ్రీనివాసులు వైద్యాధికారులు విచ్చేశారు.
ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ ఉచిత వైద్య శిబిరమునకు మండల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఎముకలు కీళ్ల నొప్పులుతో బాధపడేవారు అధికారికంగా 301 మందిని చికిత్సకు హాజరైనారు. అనాధికారకంగా సుమారు 500 మంది పైచిలుకుగా ఈశిబిరానికి హాజరై మందలు తక్కువగా ఉన్నందున వారు చేసేదేమీ లేక వినితిరిగారు. 301 మంది కీళ్ళు ,ఎముకలు నొప్పులతో బాధపడే వారికి విలువైన ఉచిత మందులను నిర్వాహకులు పంపిణీ చేశారు. చికిత్స నిమిత్తం విచ్చేసిన జనులకు నిర్వాహకులు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లను, మంచినీరును సరఫరా చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం,సెట్టూరు,కంబదూరు, కళ్యాణదుర్గం కేంద్రాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించ తలపెట్టామని చెప్పారు. అందులో భాగంగా ఈనెల 29న కందుకూరు మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని, చివరిగా కళ్యాణదుర్గం పట్టణం కేంద్రంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.
తొలత మా నియోజకవర్గం తమ సొంత మండలంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు జనులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు బికే, శాంతకుమారి మల్లారెడ్డి లు మాట్లాడుతూ. సరైన సమాజం నిర్మిద్దాం చేయాలన్నదే మా ట్రస్ట్ లక్ష్యన్నారు.
ఆదిశగాప్రజలుఅవగాహనచేపడతామనివివరించారు మండలంలోని మా స్వగ్రామం బసాపురం వాసులైన దివంగత ప్రమీల రామలింగారెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టిమని పేర్కొన్నారు.
ఏపీ ఉమ్మడి రాజధాని హైదరాబాద్ కేంద్రంలో వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాతికేళ్లపాటు సేవా కార్యక్రమంలు చేపట్టమన్నారు. తమ గ్రామం మాకు ఏమిచ్చిందని ప్రశ్నించడం కన్నా నేను మా గ్రామం మండలం నా ప్రాంతం నియోజకవర్గంకు ఏమి చేశానని ఆలోచింపజేసి,
ఈ కార్యక్రమాని ద్వారా సేవలను ప్రజలకు చేరవేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మండల జనులు , పాత్రికేయులు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యవంతమైన తెలివైన దివ్యగుణాలు కలిగిన పండింటి బిడ్డను ప్రసవించేందుకు, గర్భిణీ స్త్రీలకుఆధ్యాత్మిక ,శాస్త్రీయ ఉచిత శిక్షణ తరగతులచే అవగాహన కల్పిస్తామన్నారు. తద్వారా చరవాణి నంబర్ 90 30 05 65 59 సెల్ నెంబర్ కు మరింత సమాచారం కోసం సంప్రదించాలని మహిళలు ను కోరారు.
ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు,పి,రాధాకృష్ణమరాజు,కే కృష్ణమూర్తి ,వాలంటర్లు, స్థానిక పాత్రికేయులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి : జేఈవో వి. వీరబ్రహ్మాం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 2:**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్చి26నఅంకురార్పణ,మార్చి27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలనుఅత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం, కళ్యాణ వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జేఈవో అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
కళ్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు.
అన్నివిభాగాలుప్రత్యేకకార్యాచరణరూపొందించుకుని కళ్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్లచలువపందిళ్లుఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. .
అత్యవసరవైద్యపరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకుసంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు.
కళ్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్‌టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.
అన్ని విభాగాల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండి కడప జిల్లాలోని ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో ఎస్ఇ మనోహర్, డెప్యూటీ ఈవో శివ ప్రసాద్, విజిఓ గిరిధర్, డిఈ (ఎలక్ట్రికల్) రవి శంకర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందికి అండ సిఎం చంద్రబాబు నాయుడే: యాగంటి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 2 ;**
అంగన్వాడీ సిబ్బందికి న్యాయం చేసింది చంద్రబాబు నాయకత్వం లోని తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు సోమవారం అన్నారు. పట్టణ మరియు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు ద్వారా చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి క్రమశిక్షణ, నైతిక విలువలతో విద్యను బోధిస్తూ సమాజ సేవ చేస్తూ రాష్ట్ర అభ్యుదయానికి తోడ్పడుతున్న వారే అంగన్వాడి టీచర్స్ అని వారిని ప్రశంసించారు.రెండుసార్లు అంగన్వాడీ సిబ్బంది జీతాలు పెంచింది తెలుగుదేశం ప్రభుత్వమే!
అంగన్వాడీల 9 డిమాండ్లను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది దశాబ్దాల గ్రాట్యుటీ కలను నిజం చేసింది..
58 వేలకు పైగా సిబ్బందికి రూ.75 కోట్లతో 5జీ స్మార్ట్ ఫోన్లు అందించి, వారిని స్మార్ట్ వర్క్ వైపు మళ్లించింది. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమంతోపాటు,వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు, వారి కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే. ఆరోగ్యకరమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి అందించిన సహకారం అపారం. గతంలో ఏ ప్రభుత్వానికి, పార్టీకి సాధ్యం కాని విధంగా అంగన్వాడీ సిబ్బంది వేతనాలు రెండు సార్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుంది. ఈ ఘనత సంక్షేమానికి ఏమాత్రం తీసిపోని విధంగా నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం అంగన్వాడీల రెట్టింపు సంక్షేమానికి కృషి చేస్తోంది. కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను ఎన్డీయే ప్రభుత్వం నిజం చేసింది. గ్రాట్యుటీ చెల్లింపు కోసం 2025 న ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రూ.20 కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం అంగన్వాడీల దశాబ్దాల కలను నిజం చేసింది అని సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సిబ్బందికి ప్రతినెలా 1వ తేదీన ఠంఛన్ గా జీతాలు చెల్లిస్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో 58వేలకు పైగా ఉన్న అంగన్వాడీ సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు, వారి శ్రమను సులభతరం చేసేందుకు వారికి రూ.75 కోట్ల విలువైన 5జీ స్మార్ట్ ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్ ఫోన్ల వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్ వాడీ సిబ్బంది అందించే సేవల్లో వేగం.. సమర్థత.. పారదర్శకత పెరిగాయి అని వెల్లడించారు. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం కోసం ప్రత్యేకంగా భారీ నిధులు విడుదల చేసింది కూటమి ప్రభుత్వమే. వీటితో పాటు అదనంగా ప్రతి కేంద్రంలో టీవీ, ఆర్వో ప్లాంటు, టీచర్లు, ఆయాలకు 15 రోజులు వేసవి సెలవులు, చిన్నారులకుప్రత్యేకఆటవస్తువులు,బోధనోపకరణాలు, బోధనా ఛార్టులతో పాటు, నాణ్యతతో కూడిన హైజీనిక్ వంటపాత్రల్ని అంగన్ వాడీ కేంద్రాలకు అందించింది కూటమిప్రభుత్వం అని తెలియజేశారు.
రాష్ట్ర వ్యాప్తంగా 5వేల అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుంది. త్వరలోనే 5వేల మంది అంగన్వాడీ సహాయకుల్ని నియమించాలని కూటమిసర్కార్ నిర్ణయించింది. అంతేకాకుండాఇప్పుడున్న కార్యకర్తల్లో అర్హులైనవారికి టీచర్లుగా పదోన్నతులు కల్పించి, పూర్తిస్థాయి వేతనాలు అందించనుంది.
ఈ విధంగా అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా, ప్రజాప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థ పట్ల తనకున్న చిత్తశుద్ధిని,అభిమానాన్ని చాటుకుంది అని యాగంటి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 5న కూనవరంలో 'రాజముద్ర' పాసుపుస్తకాల పంపిణీ

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 2 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం కూనవరం గ్రామ రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను గురువారం అందజేయనున్నట్లు సోమవారం ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు కూనవరం గ్రామ సచివాలయం నందు నిర్వహించడం జరుగుతుందని,రైతులు తమ పాత పాసుపుస్తకాలను అధికారులకు అందించి, కొత్త పుస్తకాలు తీసుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.



# ఏపీలో అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి సీఎం చంద్రబాబు కృషి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.02.**

సమస్యలపరిష్కారానికై ప్రజా వేదిక కార్యాలయంలో. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వినతి పత్రం అందించిన అంగన్వాడీ ఉద్యోగులు. ప్రభుత్వ పెద్దలు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి... పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము. అంగన్వాడీల అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేసిన కృషిని వివరించిన ఎమ్మెల్యే.

అంగన్ వాడి కార్యకర్తల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రాము



**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

గత ప్రభుత్వానికి భిన్నంగా అంగన్వాడి టీచర్లు,హెల్పర్ల కు కూటమి ప్రభుత్వం ఒకటో తారుకునే జీతాలు అందుతుంది.

సీఎం చంద్రబాబు పాలనలోనే అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల జీతాలు పెరిగాయి.

అంగన్వాడి కేంద్రాల్లో అనేక సదుపాయాల ఏర్పాటుతో పాటుగా...మినీ కేంద్రాలను రెగ్యులర్ కేంద్రాలుగా మార్చాం.

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించడమే కాక...పారదర్శకంగా వారి విధులను రూపాంతరం చేసాం.

అంగన్వాడి వ్యవస్థలో ప్రభుత్వం అనేక రకాలుగా సౌకర్యాలు కల్పిస్తుంది.

గత అయిదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల.... రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉంది. దారుణంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ కారణంగానే కొన్ని సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరుగుతుంది.

నిబద్ధతతో హేతుబద్ధమైన ప్రణాళికతో.... సీఎం చంద్రబాబు వ్యవస్థలను ముందుకు తీసుకెళుతున్నారు.

అంగన్వాడి సోదరీమణుల కష్టం గుర్తించిన ఏకైక ప్రభుత్వం సీఎం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే.

ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆలస్యమైన...

. ప్రతి ఒక్కరి జీతాలను పెంచుతాం.

మీడియా సమావేశంలో టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, కార్పొరేషన్ల డైరెక్టర్లు మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, పొట్లూరి కృష్ణారావు,రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ, బొంబాయి శ్రీను, రెడ్డి షణ్ముఖ, వేశపోగు ఇమ్మానుయేలు, రెడ్డి అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ ద్వారా ప్రజల ఫిర్యాదుల స్వీకరణ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 02,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, సోమవారం బరింకలపాడు గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహించి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు,కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు,

కార్యాలయాల చుట్టూ తిరగకుండా, నేరుగా ప్రజాప్రతినిధుల ముందే సమస్యలను వెల్లడించే అవకాశం ఈ వ్యవస్థ కల్పిస్తోందని అన్నారు,

ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, రైతులు,



యువత, వృద్ధులు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. భూ వివాదాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, వైద్య సహాయం, తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు, విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి, ప్రతి వినతిపత్రాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంబంధిత శాఖల అధికారులతో వెంటనేఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,

అత్యవసర సమస్యలపై వెంటనే స్పందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు, "ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపించేవరకు నేను మీతోనే ఉంటాను. ఎవరికీ అన్యాయం జరగకుండా చూసుకుంటాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను వెల్లడించాలని తెలిపారు,

పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షిస్తున్నామని వివరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్.ఐ.ఆర్.డి లో ఎస్.హెచ్.జి మహిళలకు 12వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

- మష్రూమ్స్, హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ తయారీ విధానం పై ప్రారంభమైన శిక్షణ
- మార్చి 2 నుంచి మార్చి 6వ తేదీ తేదీ వరకు ఐదు రోజులు పాటు శిక్షణా కార్యక్రమం
- మష్రూమ్స్ పెంపకం, హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ ఉత్పత్తుల తయారీ లో 45 మంది ఎస్.హెచ్.జి మహిళలకు శిక్షణ
- శిక్షణ తరగతులను ప్రారంభించిన అసోసియేట్ ప్రొపెసర్ (సి.ఐ.ఎ.టి.ఎస్.జె -హెడ్) డాక్టర్ సి.కత్తిరేషన్

**విజయవాడ :జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో మష్రూమ్స్ పెంపకం, హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ ఉత్పత్తుల తయారీ విధానం పై ఐదు రోజుల పాటు శిక్షణ పొందేందుకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డికి వెళ్లిన 45 మంది ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎస్.హెచ్.జి మహిళలకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి.

12వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కు వెళ్లిన వీరికి మార్చి 2 నుంచి మార్చి 6వ తేదీ వరకు ఐదు రోజులు పాటు మష్రూమ్స్ పెంపకం, హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ ఉత్పత్తుల తయారీ విధానం పై శిక్షణ వుంటుంది. ఈమేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది





ఈ ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ప్రారంభ సమావేశం ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో సోమవారంఅసోసియేట్ప్రొపెసర్ (సి.ఐ.ఎ.టి.ఎస్.జె -హెడ్) డాక్టర్ సి.కత్తిరేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శక్తివేల్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్, హోమ్ బేస్డ్ ప్రొగ్రామ్స్ ట్రైనర్ మానస, మష్రూమ్స్ పెంపకం ట్రైనర్ ప్రసన్న శిక్షణ తీసుకునే మహిళలకు ఉత్పత్తుల తయారీ విధానం, శిక్షణ తరగతుల కార్యక్రమాల గురించి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ గురించి వివరించారు.

హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ (వాషింగ్ ఫౌడర్, లిక్విడ్ సోప్స్, షాంపులు, పినాయల్) తయారీ లో శిక్షణ పొందే వారికి ట్రైనర్మానస హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ తయారీకు కావాల్సిన ముడి పదార్థాలు వాటి లక్షణాలు, తయారీ ప్రక్రియ, ఉపయోగాలు సవివరంగా తెలియజేయటం జరిగింది. అలాగే మష్రూమ్స్ పెంపకం ట్రైనర్ ప్రసన్న మష్రూమ్స్ పెంపకానికి సంబంధించి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. . స్వయం ప్రతిపాదికన వృద్ది సాధించేందుకుశిక్షణకార్యక్రమంకుపంపించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు కేశినేని ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డికి శిక్షణ పొందుతున్న మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల మహోత్సవం బండలాగుడు పోటీలు ప్రారంభించిన రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 02:**

ఒంటిమిట్ట మండలం వెంకటాయపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరుణాల మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ధర్మపత్ని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు రసవత్తరంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగారాజంపేటనియోజకవర్గం ఇన్చార్జి చమ్మర్తి జగన్మోహన్రాజు హాజరు కాగా జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి హరిప్రసాద్, , స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ హాజరై ఎద్దుల బండ పోటీలను ప్రారంభించారు.

బండలాగుడు పోటీల్లోగెలుపొందిన ఐదు ఎద్దుల జతలకు వరుసగా 70 వేల రూపాయలు, 50వేల రూపాయలు, 30 వేల రూపాయలు, 20వేల రూపాయలు, పదివేల రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతిగా 5000 రూపాయలు అందజేశారు. ఎద్దుల బండ పోటీలను వీక్షించడానికి అధిక సంఖ్యలో మండల వాసులు హాజరయ్యారు. గజ్జల శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని గీత ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి పాట కచేరి నిర్వహించారు. .

ఈ కార్యక్రమంలో సీఐ నరసింహారాజు ఎస్ ఐ శ్రీనివాసులు టిడిపి నేతలు తుమ్మలగుంట ఈశ్వరయ్య, రోశయ్య, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేక మహోత్సవము-2026 కు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఆహ్వానం ఆహ్వాన పత్రిక అందించిన దుర్గగుడి ఈవో శీనా నాయక్, ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ)

**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఇంద్రకీలాద్రి పై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మార్చి ఆరో తేదీ నుంచి ప్రారంభమయ్యేమహాకుంభాభిషేకమహోత్సవము-2026 కు విచ్చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ) ,ఆలయ ఈవో శీనా నాయక్, కలిసి ఆహ్వానించారు.

గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఎంపి కేశినేని శివనాథ్ కు ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ) , ఆలయ ఈవో శీనా నాయక్, స్థానాచార్య శివప్రసాద్ శర్మ ఆహ్వానపత్రిక అందించారు. మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు మహా కుంభాభిషేకమహోత్సవముజరుగుతుందనివివరించారు . వేద పండితులు ఎంపి కేశినేని శివనాథ్ కి వేద ఆశీర్వచనం చేయటంతో పాటు అమ్మవారి తీం



ర్ధ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు.

ఆ తర్వాత కుంభాభిషేక మహోత్సవము-2026 ఏర్పాట్ల గురించి ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. 12 ఏళ్లకు ఒకసారి దేవస్థానంలో జరిగేమహాకుంభాభిషేకమహోత్సవముప్రతిష్టాత్మకంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు.

# పీజీఆర్ఎస్ కు మూడు అర్జీలు

**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 2 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మూడు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన నారే రాజు ప్రభుత్వ ఉద్యోగి తల్లికి ఇంటి నిర్మాణం నిలిపివేయాలని హౌసింగ్ ఏఈని కోరుతూ అర్జీని ఇవ్వగా, సీతానగరానికి చెందిన దాసరి సుబ్బారావు గ్రామంలోని స్మశాన వాటికను ఆక్రమణ తొలగించాలని అర్జీనివ్వగా, రాపాకకు చెందిన కొల్లి రాజు సీతానగరం మండలానికి చెందిన ప్రధాన రహదారిపై ఇసుకను తొలగించాలని, అలాగే ఫంక్షన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణ తొలగించాలని కోరుతూ అర్జీలు అందించడం జరిగింది అని భారతి తెలిపారు.

# పాశాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 2 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం కాటవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పాశాలమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, చిట్టూరి రంగారావు, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ధీశాలి నేత బచ్చుల అర్జునుడు బచ్చుల అర్జునుడు గారి 3వ వర్ధంతి సందర్భంగా గన్నవరం టిడిపి కార్యాలయంలో ఘన నివాళులు

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ మార్చి 2:**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు గారి 3వ వర్ధంతి సందర్భంగా గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారి ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం నిర్వహించిన స్మారక సభలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ ఆయన రాజకీయ ప్రస్థానాన్ని స్మరించారు. 2014లో కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, 2017లో ఎమ్మెల్సీగా, 2020లో పార్టీ కేంద్ర కమిటీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత పార్టీకి ఆదర్శమని తెలిపారు. ప్రతిపక్షంలో పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో గన్నవరం నియోజకవర్గంలో పార్టీకి అండగా నిలిచి, కార్యకర్తలకు ధైర్యం నూరిపోసిన నాయకుడు బచ్చుల అర్జునుడు గారేనని పేర్కొన్నారు. 2020 నుండి 2023 వరకు నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం





చేశారని కొనియాడారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో, వారికి అవకాశాలు కల్పించడంలో ఆయన చూపిన చొరవ మరువలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేర్చడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని సంకల్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, గన్నవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిఎన్ టియుసి కార్యదర్శి బుస్సే నాగప్రసాద్, నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చల్లగుళ్ళ సందీప్, గన్నవరం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బుస్సే సరిత, గన్నవరం మండల తెలుగుయువత అధ్యక్షులు నందిపాముల పృథ్వీ, జిల్లా విజిలెన్స్ బోర్డు డైరెక్టర్ తిరువీధి నరేష్, టిడిపి నాయకులు సొంగా సంతోష్, కంచర్ల సూర్యప్రకాష్, కొండేటి నాగరాజు, నిమ్మకూరి మధు, ఆరిఫ్ పఠాన్, యెల్లా రఘు, చల్లగుళ్ళ సుమంత్, గుత్తా జయేంద్ర, రాహుల్, జయంత్, జయరాం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మవారి వెండి కిరీటానికి రూ. 10 లక్షల విరాళం అందించిన కంబాల శ్రీనివాస్

**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 2 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం గ్రామ దేవత మావుళ్ళమ్మ అమ్మవారికి వెండి కిరీటం తయారీ కోసం బీజేపీ నాయకులు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు రూ. 10 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు ఆయన రూ. 2.50 లక్షల చొప్పున నాలుగు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న కంబాల శ్రీనివాసరావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సాయిబాబా, వెంకటేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్న అనంతరం ర్యాలీగా వెళ్లి మావుళ్ళమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా సీతానగరం మండలంలోని మహిళలందరికీ పట్టుచీరలు అందజేస్తానని ఆయన ప్రకటించారు.

ఈ నెల 6న వేలం పేటలో, 14న సీతానగరం జాతర సందర్భంగా ఈ పంపిణీ చేస్తానని కంబాల శ్రీనివాస్



ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాపాక వెంకటలక్ష్మి, ఆళ్ల శివ నాగరాజు, మోర్చ జనరల్ సెక్రెటరీ పోసియ్య, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెరుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలయోగి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు వలల రాజు, పెందుర్తి దేవదాసు, పెందుర్తి అచ్చయ్య, సత్యం, అచ్చారావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కరిబండి వెంకటేశ్వరరావు, నాగ రమేష్, పసల గణేష్, తాటికొండ సురేష్, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, పలువురు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపుపై వివాదం సూపరింటెండెంట్ వ్యాఖ్యలు అవాస్తవం: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:01**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపు అంశంపై సూపరింటెండెంట్ డాక్టర్ రామగురెడ్డి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఖండించారు.

గతంలో శేషారెడ్డి హయాంలో అనపర్తి ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారని తెలిపారు.

అయితే 2014లో రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోఆసుపత్రిని 30 పడకలకు కుదించారని గుర్తుచేశారు. అనంతరం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బలభద్రపురం గ్రాసిం ఇండస్ట్రీస్




ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా తానే స్వయంగా విన్నవించగా, 2022 సెప్టెంబర్ 12న ఆసుపత్రిని తిరిగి 100 పడకల స్థాయికి పెంచుతూ ప్రభుత్వం జీఓ జారీ చేసిందని స్పష్టం చేశారు.

అదనపుభవనాల నిర్మాణానికి 13 కోట్ల రూపాయలు మంజూరు చేయించి, 2023 మార్చి 25న శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఆ శిలాఫలకంపై సూపరింటెండెంట్ డాక్టర్ రామగురెడ్డి పేరు కూడా ఉందని పేర్కొన్నారు.

బాధ్యతాయుతమైనహోదాలోఉన్న సూపరింటెండెంట్ వాస్తవాలు తెలిసి కూడా ఎమ్మెల్యే మెప్పు కోసం అసత్యాలు మాట్లాడటం సరికాదని సూర్యనారాయణ రెడ్డి హితవు పలికారు.

రాజకీయనాయకులు ఏవైనా వ్యాఖ్యలు చేయవచ్చని, కానీ ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న వైద్యాధికారి ప్రజలకు నిజాలను వెల్లడించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రజల సాక్షిగా జరిగిన అభివృద్ధిని కప్పిపుచ్చే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## పందలపాకలో శ్రీ వెంకట దుర్గా గ్రాండ్ ఫైర్ వర్క్సపై ఆకస్మిక తనిఖీలు తయారీ, విక్రయ కేంద్రాలకు తాళాలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:01**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలో బిక్కవోలు మండలం పందలపాక గ్రామం బయట తుల్యభాగ నది కాలువ గట్టు సమీపంలో ఉన్న శ్రీ వెంకట దుర్గా గ్రాండ్ ఫైర్ వర్క్స్ తయారీ కేంద్రంలో ఈ రోజు (02-03-2026) సాయంత్రం ఐదు గంటల నుంచి అధికారులు ఆకస్మికంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు.

వనపర్తిసీఐవి.ఎల్.వి.కేసుమంత్,అనపర్తిఅగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, చట్టబద్ధ కొలతల శాఖ అధికారి ఎస్. నాగేంద్ర కుమార్, బిక్కవోలు ఎస్సై వి. రవిచంద్ర కుమార్ సంయుక్తంగా తయారీ కేంద్రం మరియు పరిసర ప్రాంతాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. భద్రతా ప్రమాణాలు, అనుమతులు, నిల్వ విధానం తదితర అంశాలను





సమగ్రంగా తనిఖీ చేసినట్లు తెలిపారు.

తనిఖీ సమయంలో తయారీ కేంద్రంలో ఉన్న కొద్దిపాటి తాటాకు టపాకాయల మందును మరియు తాటాకు టపాకాయలను స్వాధీనం చేసుకుని, ప్రమాద నివారణ చర్యలలో భాగంగా పక్కనే ఉన్న కాలువలో పారవేశారు. భద్రతా నిబంధనలు పాటించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో తయారీ కేంద్రానికి మరియు విక్రయ కేంద్రానికి అధికారులు దగ్గరుండి తాళాలు వేశారు.

అనుమతులు, భద్రతా చర్యలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగే విధంగా పేలుడు పదార్థాలను నిల్వ చేయరాదని అధికారులు హెచ్చరించారు.

తనిఖీ సమయంలో యజమాని వాసంశెట్టి వీరబాబు హాజరుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ చర్యలతో ప్రాంతీయ ప్రజల్లో భద్రతపై నమ్మకం పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.02.**

గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో రూ.50 లక్షలతో....B.P.H.Uభవననిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఆధునిక ల్యాబ్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తెచ్చాం: ఎమ్మెల్యే రాము

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రూ.50 లక్షలతో నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (బి.పి.హెచ్.సి.) భవన నిర్మాణానికి మండల పెద్దలు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి 33 సెంట్లు స్థలాన్ని వితరణగా అందించిన దాత వల్లమూడి వరప్రసాద్ ను ఎమ్మెల్యే రాము అభినందించారు.

అనంతరంఎమ్మెల్యేరాము మీడియాతో మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటికే వైద్యరంగంలో కూటమి ప్రభుత్వం ఎన్నో మార్పులు తెచ్చిందని, ప్రజల ఆరోగ్య భద్రతకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానంగా ల్యాబ్ లు నిర్మించడం ప్రజానీకానికి ఎంతో









ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నపాటి పరీక్షలకు దూర ప్రాంతాలకు వెళ్లి రిపోర్టులు తెచ్చుకోవాల్సిన భారం తగ్గుతుందన్నారు. అనేక పరీక్షల రిపోర్టులు నిర్ణీత సమయంలో రావడం వల్ల ముందస్తు వైద్యం అందించేందుకు వైద్యులకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తున్న ఆధునిక వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు వల్లభనేని వెంకటరావు, పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, వెనిగళ్ళ నాగేశ్వరరావు,కొడాలి రామరాజు, వీరమాచినేని శివప్రసాద్, బొప్పన శివప్రసాద్, పెద్దిరాజు, బుర్ర నాగేశ్వరరావు, కళ్యాణ్ నవాబ్, కొండాలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్,రావాడ గోపాల్, కాగిత నరేంద్ర, గరిగిపాటి రాంబాబు, పెన్నేరు రమేష్,నరసింహారావు, తూము పద్మజ, దివ్య చౌదరి, పిచ్చియా, గోవాడ శివ, అబ్దుల్ సత్తార్, జానీ... డాక్టర్. బొప్పన్న శ్రావ్య, డాక్టర్. దాసరి దుర్గ మాధవి, ఎంపీహెచ్వో ప్రకాష్, HS కొలుసు ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో ఇమ్రాన్, డి ఈ ప్రవీణ్ కుమార్, ఏ ఈ రాహుల్...కౌతవరం గ్రామ నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వల్లమూడి యుగంధర్, పిచ్చేశ్వర రావు, వల్లమూడి దేశపతి, చిట్టిబొమ్మ రాజు, చిట్టి బొమ్మ కృష్ణారావు, కంచర్ల ప్రకాష్,జోజి, యార్లగడ్డ వెంకన్న, వీడే కృష్ణారావు, రవికాంత్, బ్రహ్మ నాయుడు, నాంజి బాబు, మేక ఆమ్రేశ్వరరావు, గ్రామస్తులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదర్ ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆధ్వర్యంలో

### ఎస్ వి కన్వెన్షన్ హాల్లో ఒంటరి మహిళల తో సమావేశం.








**- ప్రతి ఒక్క మహిళ కుట్టు మిషన్ శిక్షణతీసుకున్న ఒంటరి మహిళకు కుట్టు మిషన్ ఇవ్వాలి...**

**- ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే ఎంపీ ఈ ప్రాంత ఒంటరి మహిళలకు వారి జీవితాల్లో వెలుగు నింపాలని...**

**జనసముద్రం న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం ఎస్ వి కన్వెన్షన్ హాల్ లో. ఒంటరి మహిళలకు భరోసా.మనంటీవీ సహకారంతో. మదర్ ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యా రెడ్డి గారి ఆధ్వర్యంలో. ఎస్ వి కన్వెన్షన్ హాల్లో ఒంటరి మహిళల తో సమావేశం.మదర్ ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు సమస్యలు మనం టీవీ వారికి మనోజ్ గారికి వివరించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క మహిళ కుట్టు మిషన్ శిక్షణతీసుకున్న ఒంటరి మహిళకు కుట్టు మిషన్లు ఇవ్వాలని మనంటీవీ వారికి కోరడం జరిగింది మదర్ ఫౌండేషన్ లో ఒక మహిళ ముగ్గురు పిల్లలు భర్త దివ్యాంగులు వారు సమస్య తెలుసుకొని వారి ఒక కుట్టు మిషన్ సంధ్యక్క ఇవ్వడం జరిగింది అలాగే వచ్చిన ఒంటరి మహిళలకు మనం టీవీ తరపున వారి జీవితాల్లో వెలుగు నింపటానికి వారికి ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్ ఇప్పిస్తానని అన్నారు అలాగే ఒంటరి మహిళలు వాళ్ళ బాధలు పిల్లలకు చదువులు చదివించే సమయం డబ్బులు ఇబ్బంది జరుగుతుంది కొందరు చదువుకున్న వారు జాబులు కావాలని అడుగుతారు కొందరేమో ఆర్థిక స్తోమత లేక సమస్యలతో బాధపడుతూ ఒక్కొక్కరి ఒక్కొక్క సమస్య చాలా బాధాకరంగా ఉంది వారందరికీ తోడ్పాటుగా ఉండి మనోధైర్యం చెప్పి నాయకురాలు మన సంధ్యక్క ఈ విషయాన్ని ప్రభుత్వం తరఫున ఈ ప్రాంత ఎమ్మెల్యే గాని ఎంపీ గాని ఒంటరి మహిళలకు వారి జీవితాల్లో వెలుగు నింపాలని సంధ్యక్క కోరడం జరిగింది మదర్ ఫౌండేషన్ తరఫున గాని వారికి ఏదో విధంగా న్యాయం చేస్తానని ఒంటరి మహిళలు 110 మంది పాల్గొన్నారు. స్టేట్ కోఆర్డినేటర్స్ పావని శిరీష జ్యోతి వసంత సాయిరాం సావిత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఎండి కరీం పుట్ట శివ మనోహర్ హీరా కార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 2 / జనసముద్రం న్యూస్ :**



సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. దాడి చిట్టబ్బాయి మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని, సర్ సి.వి. రామన్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె. హరేరామకృష్ణ మాట్లాడుతూ, చిన్ననాటి నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవడం ద్వారానే పరిశోధనలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమండ్రి ప్రభుత్వ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు షేక్ రమదాన్ బిన్నీ మాట్లాడుతూ నిప్పు కనుగొన్న నాటి నుండి నేటి అంతరిక్ష పరిశోధనల వరకు సైన్స్ మానవ ప్రగతికి మూలస్తంభంగా నిలిచిందని వివరించారు.

కళాశాల అధ్యాపకులు డా. మాధవ్ 'వికసిత భారత్' నిర్మాణంలో మహిళా శాస్త్రవేత్తల పాత్రను కొనియాడుతూ మేడం క్యూరీ, శకుంతలా దేవి, ఏపీజే అబ్దుల్ కలాం వంటి మేధావుల కృషిని గుర్తుచేశారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ మరియు పెయింటింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. బి. మారుతి డా. నాగేశ్వరరావు, డా. ఎం. సుధామయి, మీనాక్షి, ఫణీంద్రకుమార్, వెంకటేష్, శివ దుర్గా ప్రసాద్ మరియు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

మాదిగల అభ్యున్నతికి తగిన సహకారం అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు.

ఆదివారం గన్నవరం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మాదిగల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వినతి పత్రం రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సమస్యలకు తగిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ మంద వేణు మాదిగ, కో-ఇంచార్జ్ కొప్పుల కామేశ్వరరావు మాదిగ, ఉంగుటూరు మండలం అధ్యక్షులు పులపాక పాస్కల్ మాదిగ, విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు కొక్కిలిగడ్డ కమల్ రాజు మాదిగ, టీడీపీ గన్నవరం నియోజకవర్గ లీగల్ చైర్మన్ తగరం కిరణ్ బాబు, సూరంపల్లి మాజీ సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమరవల్లి ప్రసాద్, బొకినేల తిరుపతిరావు, కొండ్రు దాసు, వంగూరి మరియుదాసు, నందేటి తిరుపతిరావు, కొమ్ము సుదర్శనం, కోడలి సుమన్, కోట బాబూరావు, పైడిముక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు బత్తుల ఏడుకొండలు ని పరామర్శించిన మల్లెల , కొమెర

**జనసముద్రంన్యూస్, గుంటూరు, మార్చి 2;**



పల్నాడు జిల్లా గురజాల మండలంలోని తేలుకుట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు (వడ్డెర) బత్తుల ఏడుకొండలు ఇటీవల వైసిపి రౌడీ మూకల దాడిలో గాయపడిన విషయం తెలుసుకొని, గుంటూరు సంజీవిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏడుకొండలు ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు సోమవారం పరామర్శించారు.

## తలుపులు తెరుసుకోని ప్రో హిబిషన్/ఎక్సైజ్ స్టేషన్ /సీ.ఐ కార్యాలయం




**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్ 02**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రోహిబిషన్/ఎక్సైజ్ స్టేషన్ పేరు గొప్ప చూస్తే వాకిళ్లు మూత రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయం మరియు ప్రోహిబిషన్/ఎక్సైజ్ స్టేషన్ పేరు చూస్తే నియోజకవర్గ వ్యాప్తంగా సర్కిల్ పరిధిలోని ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన పేరు అక్కడికి వెళ్లి చూస్తే వాకిళ్లు మూత ఎంతో ప్రాయాసపడి సమస్యలతో అక్కడికి చేరుకున్న ప్రజలకు కార్యాలయ పని వేళలో కార్యాలయం వాకిళ్లు మూసివేయడం గేట్లు మూసివేయడం సిబ్బంది ఎవ్వరు కనిపించకపోవడం దాదాపు గంటలు గంటలు వేసి ఉన్న ప్రజలు వీడియో రికార్డ్ చేసి పత్రికారంగానికి ప్రత్యేకంగా తెలిపారు

సంబంధిత ఉన్నత అధికారులు ఇకనైనా గుర్తించి పనిచేయవలసిన వేళలో కార్యాలయం వాకిళ్లు తెరుచుకొని ఉండాలని సమస్యలతో వెళ్లిన ప్రజలకు సమాధానం చెప్పే ప్రభుత్వ ఉద్యోగులు అక్కడ ఉండాలని పత్రికారంగానికి తెలిపిన ప్రజలు.


## షేక్ బాదనబాయి అమ్మగారికి నివాళులు అర్పించిన ప్రముఖులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 2;**



మాచర్ల పట్టణానికి చెందిన షేక్ బాదనబాయి అమ్మగారి హఠాత్ మరణానికి కేళం శ్రీనివాసరావు, కిరీటిరెడ్డి మాష్టారు, పోరా భాస్కర్ రెడ్డి, బద్దెన పేరయ్య, మాజీ కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్, రామ్మూర్తి , జి. వెంకట్ రెడ్డి తదితరులుపూలమాలలతో నివాళులర్పించడం జరిగింది.





## 3వ వార్డు లో కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సప్లై

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 2;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్లో ని 3వ వార్డు లో నీళ్ళ మోటార్ కాలిపోవటంతో 3వ వార్డు అధ్యక్షులు కందుల నారాయణరెడ్డి చొరవ తీసుకొని ఆయన ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సప్లై చేయటం జరిగింది. దీంతో ఆ వార్డు ప్రజలు నారాయణరెడ్డి ని అభినందించారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు

- జమ్మాపురంలో సిసి రోడ్డు బిటి రోడ్డు శంకుస్థాపనకుంభం
- మహిళా భవన్ శంకుస్థాపన చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి..





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** భువనగిరి మండలం జమ్మాపురం గ్రామం లో గ్రామ సర్పంచ్ చిన్న బత్తిని లుర్దయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సిసి రోడ్డు బీటీ రోడ్డు శంకుస్థాపనలు నూతనంగానిర్మించే మహిళా భవన్ కు శంకుస్థాపన చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ లుర్దయ్య మాట్లాడు తు గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా అని హామి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయ రాణి మహిళా అధ్యక్షురాలు స్వరూప. మున్సిపల్ చైర్మన్ తంగారుపల్లి శ్రీవాణి రవికుమార్ మండల అధ్యక్షుడు ఎనిమిటి కృష్ణారెడ్డి మరియు వార్డ్ మెంబర్లు పసల మరియమ్మ పసల ఆరోగ్య, చిన్న బత్తిని సునీతమ్మ కొప్పుల బాలస్వామి, చిన్నబత్తినిజ్ఞాన సుందరి , సామిశెట్టి జార్జ్ ఊడగండ్ల భోజప్ప,పోత్నాక్ ప్రమోద్ కుమార్ కృష్ణ రెడ్డి ఎడ్ల వెంకట్ రెడ్డి, చిక్కుల వెంకటేష్ శివానంద్ ఎడ్ల వెంకటేష్,ఫకీర్‌కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గున్నారు.

# ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కు ఘనంగా సన్మానం.



**జనసముద్రం న్యూస్:ఫిబ్రవరి 02**
ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ గారికి ఘనంగా సన్మానం భువనగిరి పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం అధ్యక్షులు హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ గారికి ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు వారు మాట్లాడుతూమా ఆరెకటిక సంఘం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు మాలిక వసతుప అభివృద్ధిపై చైర్మన్ గారు దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు మా సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరాము ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు హీరే కార్ శేఖర్ గట్కరి శ్రీకాంత్ ఇల్లు గౌలికార్ నర్సింగ్ మంతూర్ కార్ రాము జయ కృష్ణ బబ్లు రాజేశ్వర్ సాయికిరణ్ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# తాజ్పూర్ గ్రామంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్:ఫిబ్రవరి 02**
రంజాన్ పవిత్ర మాసంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈసందర్భంగా డా॥ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లీం మైనారిటీ సోదరి సోదరమనులకు రమజాన్ ఉపవాసాలమాస శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంజాన్ పండుగ అంటే 30 రోజులపాటు ఉపవాసాలతో అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఎంతోపవిత్రతో ఉపవాసాలు ఉండడం జరుగుతుంది అని తెలిపారు.

గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ సబ్యులకు ప్రభుత్వం ద్వారా రంజాన్ కిట్లు పంపిణీ చేయడం జరిగేది ముస్లీం సోదరులకు కూడా ఎంతో ఆనంద పడేవాల్లు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇవేమీ లేవని పొద్దున లేస్తే ఏ ఇల్లు కుల్చేదమఏఅపార్ట్మెంట్ కుల్చేధమ అనే కాలయాపన చేస్తూ వైఫల్యం చేదిందని తలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యకల సంతోష శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, ఎస్ కె అహ్మెద్, యాకూబ్, మరియు గ్రామ పాలకవర్గం, గ్రామ యూత్ సభ్యులు, ముస్లీం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



జిల్లా కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ , మార్చి 2:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా విచ్చేసిన కలెక్టర్ అంకిత్ ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారంకలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే పూలబొకే అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరంకొత్తగూడెంనియోజకవర్గఅభివృద్ధిపైకలెక్టరుకు వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు, దీర్ఘకాలిక సమస్యలపై దృష్టిసారించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ భౌగోళికపరిస్థితులు,పారిశ్రామికప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తదితరులు ఉన్నారు.

# జనసేన 'సభ్యత్వ చైతన్య యాత్ర': ఏలూరు పార్లమెంట్ పరిధిలోనీ చింతలపూడి లో సమరశంఖం




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 02**
1. సభ్యత్వ నమోదు: లక్ష్యం – ఒక మహా ఉద్యమం
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును ఒక మహా ఉద్యమంలాచేపట్టాలనిపార్టీశ్రేణులకుపిలుపునిచ్చారు.
ఈసారిగతంలో కంటే రెట్టింపు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయాలని పార్టీ పెద్దలు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు.
ఈ సభ్యత్వ నమోదు కేవలం ఒక ఇన్సూరెన్స్ కార్డు మాత్రమే కాదు; ఇది ప్రతి జనసైనికుడి భవిష్యత్తుకు భరోసా మరియు పార్టీ అండ అని వివరించారు.

2. జనసేనాని నాయకత్వం: గిరిజన పక్షపాతి పవన్ కళ్యాణ్
భారతరాజకీయచరిత్రలోఏ నాయకుడు సాహసించని విధంగా, పవన్ కళ్యాణ్ గారు మారుమూల గిరిజన ప్రాంతాల్లో, ఏజెన్సీ తండాల్లో పర్యటించి అక్కడి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు.
గిరిజన ప్రాంతాలకు కనీస అవసరాలైన రోడ్లు, మంచినీరు మరియు బస్సు సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించడంలో ఆయన చూపిన చొరవ అసాధారణమైనదని కొనియాడారు.

3. జనసైనికులకు దిశానిర్దేశం: క్షేత్రస్థాయి వ్యూహం
సభ్యత్వ నమోదు కోసం ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు, పార్టీ యొక్క ఆశయాలను, విధివిధానాలను మరియు సిద్ధాంతాలను స్పష్టంగా వివరించాలని సూచించారు.
ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు (దీజం) మరియు అట్టడుగు వర్గాల ప్రజలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, వారిని చైతన్యవంతులను చేయాలని కోరారు.
కులమతాలకు అతీతంగా, కేవలం ప్రజా హితమే లక్ష్యంగా స్థాపించబడిన జనసేన ఆశయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఉద్ఘాటించారు.

4. ముగింపు: గడువులోగా లక్ష్య సాధన
సభ్యత్వ నమోదు ప్రక్రియ ముగియడానికి ఇంకా కేవలం 8 రోజులు మాత్రమే సమయం ఉంది; ఈ తక్కువ సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
సభ్యత్వ నమోదులో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఐటీ టీంను సంప్రదించాలని సూచిస్తూ, ఏలూరు పార్లమెంట్ పరిధిలో రాష్ట్రంలోనే అత్యధిక నమోదులు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పీ గన్నవరంశాసన సభ్యులు పరిశీలకులు గిట్టు సత్యనారాయణ. ఏలూరు పార్లమెంట్ పరిశీలకులు నార శేషు చింతలపూడి ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య జేపీటీసీ పొల్నాటి బాబ్జీ చింతలపూడి మార్కెట్ యార్డు చెర్మన్ చీదరల దుర్గా పార్వతి మధుబాబు నాలుగు మండల అధ్యక్షులు నాలుగు మండల సాధుకులు తదితరులు పాల్గొన్నారు

# 17 ఏళ్ల తర్వాత కూడా చెక్కుచెదరని బాలిక మృతదేహం!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్ , మార్చి 2:**
తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల ఇల్లందులో అత్యంత అరుదైన, ఆశ్చర్యకరమైన ఘటన వెలుగు చూసింది. సాధారణంగా ఖననం చేసిన మృతదేహం కొన్ని నెలలు లేదా సంవత్సరాల్లో మట్టిలో కలిసిపోతుంది. అయితే అక్కడ 17 ఏళ్ల క్రితం ఖననం చేసిన ఓ బాలిక మృతదేహం చెక్కుచెదరకుండా బయటపడటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది.
అసలేం జరిగిందంటే? ఇల్లందు నెంబర్-2 బస్తీకి చెందిన అబ్దుల్ ఆజం ఖాన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన భౌతికకాయాన్ని స్థానిక కభరస్థాన్ లో ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా 2009లో అనారోగ్యంతో మృతి చెందిన మృతుని అన్న కూతురు సమాధి పక్కనే ఆజం ఖాన్ ను ఖననం చేయాలని నిర్ణయించారు.
ఈ క్రమంలో గోతిని తవ్వుతుండగా పక్కనే ఉన్న నస్రీన్ సమాధి భాగం బయటపడింది. 2009లో పదేళ్ల వయసులో మరణించిన బాలిక మృతదేహం చెక్కుచెదరకుండా కనిపించడంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా శాఖ్ కు గురయ్యారు. ఆమె శవం పై కప్పిన కఫం వస్త్రం రంగు మారకుండా ఉండటం మాత్రమే కాకుండా కనీసం చెదలు పట్టకపోవడం మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. 17 సంవత్సరాల తర్వాత కూడా మృతదేహం అలాగే ఉండటంతో ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనను చూసిన కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు దీనిని దైవ మహిమగా భావిస్తున్నారు. సమాచారం అందుకున్న మతపెద్దలు అక్కడికి చేరుకొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని మళ్లీ యధావిధిగా ఖననం చేశారు. ఈ వింత ఘటన ప్రస్తుతం ఇల్లందు నియోజకవర్గంలో దావాగ్నిలా వ్యాపించి, పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది. అయితే ఈ సంఘటనపై అధికారికంగా శాస్త్రీయ పరిశీలన జరిగిందా లేదా అన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.



17 ఏళ్ల కిందట మరణించిన చెక్కుచెదరని బాలిక మృతదేహం

# అత్యవసర సేవలను తప్పుదోవ పట్టిస్తే జైలు శిక్ష తప్పదు అని అలా ప్రవర్తించిన నిందితులకు 14 రోజుల రిమాండ్

**జనసముద్రం న్యూస్:ఫిబ్రవరి 02**
మద్యం మత్తులో గ్రామంలో వీరంగం సృష్టించి, తప్పుడు సమాచారంతో పోలీస్ యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించిన ఇద్దరు యువకులకు న్యాయ మూర్తులు 14 రోజులు శిక్ష విధించినారు.
సామాజిక శాంతికి భంగం కలిగిస్తూ, అత్యవసర సేవలను దుర్వినియోగం చేసే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.
భీమడోలు మండలం అరుంధతి కాలనీకి చెందిన భీమడోలు సంతోష్ కుమార్ (24) మరియు కొత్తపల్లి మరియ దాసు (22) అనే ఇద్దరు వ్యక్తులు మార్చి 1వ తేదీ రాత్రి మద్యం సేవించి గ్రామం లో పెద్ద పెట్టున గొడవ పడ్డారు. స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తూ న్యూసెన్స్ సృష్టించారు.
అంతే కాకుండా, వారు డయల్ 112 కు తప్పుడు సమాచారంఅందించి, అత్యవసర సేవల సమయాన్ని వృథా చేశారు.
పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించగా, అది కావాలని సృష్టించిన తప్పుడు కాల్ అని తేలింది. దీనితో పోలీసులు సదరు నిందితులను తక్షణమే అదుపులోకి తీసుకున్నారు.
నిందితులిద్దరిని ఏలూరు లోని గౌరవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కె.వి.ఆర్. మహేశ్వరి గారు, నిందితుల చర్యను తీవ్రంగా పరిగణించారు.
ప్రజలకు ఇబ్బంది కలిగించడం మరియు అత్యవసర సేవలను తప్పుదోవ పట్టించి నందుకు గాను వారికి 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అనంతరం నిందితులను ఏలూరు జిల్లా జైలుకు తరలించారు.



ఈ సందర్భంగా భీమడోలు పోలీసులు ప్రజలకు మరియు యువతకు కీలక హెచ్చరికలు జారీ చేశారు, మద్యం మత్తులో గొడవలు వద్దు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించడం చట్టరీత్యా నేరం. ఇటువంటి వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.
ఎవరైనా ఆపద సమయంలో ఉన్నవారికి గాని ఆపద సమయంలో ఉన్నవారికని ఉపయోగపడే డయల్ 112 అనేది వారిని కాపాడే ఒక అత్యవసర వ్యవస్థ. దీనికి తప్పుడు కాల్స్ చేసి పోలీసుల సమయాన్ని, వనరు లను వృథా చేయడం నేరం.
ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా సరే, చట్టం ముందు తలవంచాల్సిం దేనని, వారికి జైలు శిక్ష తప్పదని అధికారులు స్పష్టం చేశారు.
పోలీసు వ్యవస్థను తప్పుడు సమాచారం తో ఇబ్బంది పెట్టకండి. ఆపదలో ఉన్న వారికి సాయపడే వ్యవస్థను గౌరవించండి అని భీమడోలు ఎస్ఐ మదీనా భాషా గారు తెలియ చేసినారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాల
- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు
- ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్, మార్చి 2:**
హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పరగౌరవంతో,
ఎలాంటిఅవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.
సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ
హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన, రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా, బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.
ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్లలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.
ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి, ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.
జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమ దిశగా మున్సిపల్ చైర్మన్ అడుగులు మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 మార్చి**
హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రముఖ వ్యాపార కేంద్రంజమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో పారిశుద్ధ్య కార్మికులకు మరియు పట్టణ ప్రజలకు ఉపయోగ పడేలా 20 లక్షల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం కోసం సోమవారం రోజున మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భూమి పూజ చేయడం జరిగింది.
జమ్మికుంట పట్టణ ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు.
పట్టణ ప్రజలకు, ఓటర్లకు, యువతకు ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.





ఈ భూమి పూజ కార్యకమాచెర్ స్థానిక కౌన్సిలర్ మాచెర్ల రాజు, శ్రావణ్ కుమార్, రాము,చిన్నాల శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram